క్లుప్తంగా

ఇంటర్‌లో మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

భద్రాచలంటౌన్: భద్రాచలం గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో వివిధ కోర్సులలో మొత్తం 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఈ అవకాశాన్ని గిరిజన బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీజేపీని వీడేది లేదు

గుండాల: బీజేపీ వీడేది లేదని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇరప ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోడు పట్టాలు, గృహలక్ష్మి పథకంలో ఇల్లు ఇప్పిస్తామని ఎమ్మెల్యే దగ్గరకు తీసుకెళ్లి బలవంతంగా బీఆర్ఎస్ కండువాలు కప్పారన్నారు. కొంతమంది వ్యక్తులు ఆశ చూపించి బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మండలాధ్యక్షుడు సోలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

బూర్గంపాడు: జ్వరాలతో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల నష్టపరిహార మందించి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోంపల్లి గ్రామానికి చెందిన పండగ నాగేంద్రబాబు శుక్రవారం జ్వరంతో మృతి చెందగా మృతదేహాన్ని శనివారం పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోంపల్లి గ్రామంలో నెలరోజుల వ్యవధిలో జ్వరంతో ఇద్దరు మృతిచెందిన ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అశ్వాపురం: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన దేవేందర్, నాగేష్ బైక్‌పై కొత్తగూడెం వైపు వెళ్తుండగా సారపాక నుంచి అశ్వాపురం వైపు వస్తున్న ట్రాక్టర్ బైక్ ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలంఅర్బన్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ పట్టణ కో కన్వీనర్ మర్లపాటి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాడ్డు బెండింగ్, సెంట్రింగ్ యూనియన్ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పిట్టల రాజబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జి.లక్ష్మీకాంత్, పి.సంతోష్, యూనియన్ సభ్యులు అన్నవరం, కిషోర్, తులసిరాం పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె నోటీసు

దుమ్ముగూడెం: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11 నుంచి చేపట్టనున్న సమ్మెపై ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో సీడీపీఓ కార్యాలయంలో శనివారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నారి, కమలాదేవిలు మాట్లాడుతూ... అంగన్వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కేవలం రూ.లక్ష టీచర్ ఆయాకు రూ.50 వేలు మాత్రమే ప్రకటించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమ్మెలో యూనియన్లకు అతీతంగా ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారి, నరసమ్మ, రత్నకుమారి, రత్నమ్మ, కృష్ణవేణి, రమణ పాల్గొన్నారు.

వీరాభిమాని నివాళి..



నివాళులర్పిస్తున్న సాంబ

చండ్రుగొండ: ఆయన ఒక సాధారణ పశువుల కాపరి.. కానీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సాఆర్ అంటే వీరాభిమానం. చండ్రుగొండ పంచాయతీ ఇమ్మడి రామయ్య బంజర్‌కు చెందిన నాలి సాంబ శనివారం వైఎస్సార్ వర్ధంతి కావడంతో వేకువజామునే మహానేత విగ్రహాన్ని శుభ్రపరిచాడు. ప్రత్యేకంగా పూల మాలలు తయారు చేయించి వైఎస్సార్ విగ్రహానికి వేసి నివాళులర్పించాడు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

వైఎస్సార్ ప్రజల గుండెల్లో ఎన్నటికీ నిలిచి ఉంటారని పలువురు నాయకులు అన్నారు. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. పలు చోట్ల అన్నదానం, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



భద్రాచలం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



బూర్గంపాడులో..



అన్నపురెడ్డిపల్లిలో..



దమ్మపేటలో..



చర్లలో..



అశ్వాపురంలో..



అశ్వారావుపేటరూరల్: మామిళ్లవారిగూడెంలో..



కరకగూడెం: వృద్ధులకు పండ్లు పంపిణీ..



చండ్రుగొండలో..



మణుగూరు రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ రేసులక్ష్మి

దుమ్ముగూడెం: మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం శనివారం సాదాసీదాగా సాగింది. సమావేశంలో వివిధ శాఖల అధికారులు ఈ మూడు నెలలకు సంబంధించిన అభివృద్ధి వివరాలను సభకు తెలియజేశారు. సర్పంచ్‌లు మిషన్ భగీరథ నీటి సరఫరాపై సదరు శాఖ అధికారులను ప్రశ్నించారు. పెద్దనల్లబల్లి సర్పంచ్ మట్టా శివాజీ పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని దుమ్ముగూడెం పశువైద్యశాల ఎప్పుడు చూసిన తాళం వేసే ఉంటుందని సభ దృష్టికి తీసుకొచ్చారు. సిబ్బంది కొరత వలన సిబ్బంది ఫీల్డ్ మీద బయటకు వెళ్లినప్పుడు తాళం వేసి ఉండటం జరుగుతుందన్నారు. మండలంలో మన ఊరు –మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల పనులు 80శాతం పనులు పూర్తయ్యాయని, పనులు పూర్తయితే ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ప్రారంభిస్తామని ఎంఈఓ సున్నం సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీఓ ముత్యాలరావు, ఏఓ నవీన్‌కుమార్, మిషన్ భగీరథ ఇంటిగ్రేటెడ్ డీఈ ఏసుబాబు, ఏఈ రాము, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో విధులకు..



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

గుండాల: విద్యాశాఖలో పని చేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది డిమాండ్ చేశారు. శనివారం విద్యాశాఖలో పని చేస్తున్న ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో చేరారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ గంగాకు వినతిపత్రం అందించారు. మాచర్ల రంజిత్, ఈసం రాజశేఖర్, గడ్డం శ్రీకాంత్, గొగ్గెల రామచంద్రయ్య, విజయ, చుక్కయ్య, సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు

అశ్వారావుపేటరూరల్: లైంగిక వేధింపులకు గురి చేస్తున్న ఓ వ్యక్తిపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత మహిళను, అశ్వారావుపేటకు చెందిన తల్లారి శివ కొద్దిరోజులుగా లైగింక వేధింపులకు గురి చేస్తుండగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు

అవకాశవాదం, మతోన్మాదాన్ని ఓడించండి

భద్రాచలంఅర్బన్: అవకాశవాదానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్న బీఆర్ఎస్‌ను, మతోన్మాద బీజేపీని ఓడించి సీపీఎం గెలిపించాలని పార్టీ భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చందర్‌రవు భవన్లో ఎస్.లీలావతి అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశం వారు మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ మతోన్మాద పోకడలు పెరిగాయని, మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందన్నారు. ధరలు పెరుగుదల, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపటంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, వెంకట రామారావు, డి.లక్ష్మి, జి.జ్యోతి, నాగరాజు, ఫిరోజ్, భూపేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీకి రాజీనామా

దమ్మపేట: వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు సోయం వీరభద్రం వెల్లడించారు. మండలంలోని కొమ్ముగూడెంలో శనివారం ఆయన మాట్లాడారు. ఏ పార్టీలో చేరే అంశాన్ని త్వరలో తెలియజేస్తానని పేర్కొన్నారు.

శ్రీ బాలాజీ వేంకటేశ్వర కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీస్వామి వారికి ఉదయం నుంచి అర్చనలు, గోత్ర నామార్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు స్వామి వారి కల్యాణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు.

'మైనార్టీలను మోసం చేసిన ప్రభుత్వం'



మాట్లాడుతున్న మహ్మద్ ఖాన్

చండ్రుగొండ: ముస్లిం మైనార్టీలను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని కాంగ్రెస్ అనుబంధ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఖాన్ విమర్శించారు. మండలంలోని అయ్యన్నపాలెం గ్రామంలో లక్ష్యా గార్డెన్స్‌లో శనివారం జరిగిన నియోజకవర్గ స్థాయి మైనార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన కేసీఆర్ ఆ వాగ్దానాన్ని విస్మరించడం శోచనీయమన్నారు. ప్రత్యేక నిధుల కేటాయింపు లేదని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఫలహారంలా ఒకటి, అరా రుణాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఈ సమావేశంలో సర్దార్ ఎస్‌కె.అహ్మద్, ఐదు మండలాల అధ్యక్షులు ఎండి.అన్వర్, అంజూమ్, సుబానీ, బాబు, మహ్మద్ జాఈన, నాయకులు సాబీర్ హుస్సేన్, దస్తగిరి, వసీం, బషీర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రచారం

మణుగూరు రూరల్: మండలంలోని విజయనగరం గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిపై గడపగడపకు కరపత్రాలు పంపిణీ చేస్తూ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యంబాబు, నాయకులు పెండ్యాల నాగేశ్వరరావు, పాయం రాంనరసయ్య, సోయం కృష్ణ, సాంబశివరావు, శ్రీను, సంతోష్, యాకయ్య, మడి వీరన్నబాబు, వేర్పుల సురేష్ పాల్గొన్నారు.

లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని తాతాగుడి సెంటర్ వద్ద ఉన్న పోస్టాఫీస్ రోడ్డులో శనివారం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి లోఓల్టేజీ సమస్యకు పరిష్కారం చూపారు. కొంతకాలంగా పోస్టాఫీస్ రోడ్డు, మసీద్ ఏరియాలో ఓల్టేజీతో ప్రజలు ఇబ్బందులకు గురవుతుండగా పోస్టాఫీస్ రోడ్డులో 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. తమ సమస్యను పరిగణలోకి తీసుకుని, సమస్యకు పరిష్కారం చూపిన విద్యుత్ శాఖ డీఈ జీవన్‌కుమార్, ఏడీఈ వేణు, ఏఈ, విద్యుత్ శాఖ సిబ్బంది కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం



భద్రాచలంటౌన్: పార్టీలో చేరిన వారితో రేగా కాంతారావు

భద్రాచలంటౌన్: ప్రజా సంక్షేమ పథకాల అములులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందని పినపాక ఎమ్మెల్యే, విప్ రేగా కాంతారావు అన్నారు. భద్రాచలం పట్టణంలోని శుభ పంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన బీఆర్ఎస్ పార్టీలో చేరిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది బీర్ఎస్ పార్టీలో చేరగా వారికి కాంతారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ సహకారంతో భద్రాద్రి జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. రానున్న రోజుల్లో భద్రాద్రిని సైతం యాదాద్రి దేవస్థానం మాదిరి మార్చేందుకు ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పన సిద్దులు, దుమ్ముగూడెం జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌దే గెలుపు..

మణుగూరు రూరల్ : వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. శనివారం శేషగిరినగర్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ మేరకు మణుగూరు మున్సిపాలిటీలోని ఆదర్శనగర్ గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి రేగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జెడ్పీటీసీ పోశం నరసింహారావు, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అడపా అప్పారావు, ముత్యంబాబు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం కోర్టులో లోక్ అదాలత్



మాట్లాడుతున్న నవీన్

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలోని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం లోక్ అదాలత్‌ను నిర్వహించినట్లు భద్రాచలం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొలిచలం నవీన్ తెలిపారు. ఈ నెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్ లో అన్ని కేసులు రాజీ చేయడానికి సమయం పడుతుందని భావించి, దీనిలో భాగంగా ప్రజలకు విధించిన జరిమానాలలో వెసులుబాటు కల్పిస్తూ డ్రంకెన్ డ్రైవ్ కేసులకి రూ.1,000 గాను రూ.500, పెట్టీ కేసులకు రూ.200 గాను 50 రూపాయలు తగ్గిస్తూ మిగతా జరిమానా కేసులు కూడా సాధ్యమైనంత వరకు తగ్గిస్తూ కేసులును ఎక్కువ మొత్తంలో పరిష్కరించారు. దీని వలన ప్రజలకు డబ్బు, సమయం ఆదా అయ్యేలా భద్రాచలం ఇన్‌చార్జ్ జడ్జి ఆదేశాలు మేరకు లోక్ అదాలత్ నిర్వహించినట్లు తెలిపారు. ట్రెజరర్ ఎస్.సతీష్, లోక్ అదాలత్ మెంబర్ ఎస్.మల్లేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది బి.శారద, అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది సాంబ, దుర్గాభయ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం



మాట్లాడుతున్న పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలతో ప్రజల్లో అసహనం మొదలైందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని సమితిసింగారంలో గల పాయం క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమాశేంలో ఆయన మాట్లాడారు. తన హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను, మంజూరైన పనులను ఎమ్మెల్యే రేగా కాంతారావు తన ఖాతాలో వేసుకుంటుండడం విడ్డూరంగా ఉందన్నారు. సోమవారం నుంచి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉపసర్పంచులు వీరంకి వెంకట్రావుగౌడ్, గోరంట్ల కనకయ్య, బాజీ, తరుణ్‌రెడ్డి, నాయకులు సామా శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి, తాటి బిక్షం, జీవరత్నం, నూరుద్దీన్, పి రాజు, సాంబశివరావు, రాములు, రాజేష్, కృష్ణ, రాజు, సురేష్ పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని టీపీసీసీ సభ్యురాలు, జెడ్పీటీసీ సున్నం నాగమణి కోరారు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతాల్లోగల మొద్దులమాడ, ఉడుములబండ, రాళ్లవాగు, పెద్దమిద్దె, దురదపాడు, పాలగుంపు, గాద్రాల, దిబ్బగూడెం గ్రామాల్లో 'పల్లె పల్లెకు ఇందిరమ్మ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు చోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించారు. నాయకులు తుమ్మా రాంబాబు, చిప్పల బాబిరెడ్డి, ముష్టిన శిరీష, వగ్గెల లక్ష్మణరావు, సున్నం ప్రసాదు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నందిపాడు గ్రామంలోగల ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాఠశాల విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈవో పెండెకంట్ల కృష్ణయ్య మాట్లాడుతూ.. ఓటు ఆయుధంలాంటిదని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కత్రం రాజేశ్వరి, మూడు పార్వతి, కుంజా వెంకటేశ్వరరావు, కార్యదర్శి అలివేలు, సీఆర్పీ భూక్యా మల్లేష్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

భద్రాచలంఅర్బన్: దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈనెల 6న హైదరాబాదులో మాదిగ జర్నలిస్టు ఫోరం(ఎంజెఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఎంజెఎఫ్ జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెంగపాంగు సైదులు కోరారు. శనివారం జరిగిన భద్రాచలం, పినపాక డివిజన్ స్థాయి సమావేశాల్లో వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం భద్రాచలం ఎంజెఎఫ్ డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పులిగుజ్జు వసంత్, ప్రధాన కార్యదర్శిగా కనకం శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షుడిగా కొమ్ము శ్రీనివాసరావు, కోశాధికారిగా ఏ.వెంకట్, సహాయ కార్యదర్శిగా పి.రాజు, డివిజన్ కార్యవర్గ సభ్యులుగా పిడియాల మోహన్‌రావు, ఏసుపాక రాంబాబు, తిరువీధుల మల్లికార్జున్, శ్రీను, రాంబాబు తదితరులు ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బూర్గంపాడు: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశానుసారం కోయగూడెం గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై శనివారం ఇంటింటా ప్రచారాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, బెల్లంకొండ రామారావు, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కొనకంచి శ్రీనివాస్, శ్రీహరి, తిరుపతి ఏసుబు, చుక్కపల్లి బాలాజీ, చలకోటి పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటించాలి

భద్రాచలంటౌన్: నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించాలని భద్రాచలం డివిజన్ ఎస్ఎస్‌యూఐ అధ్యక్షుడు సరెళ్ల వెంకటేష్ అన్నారు. చర్ల ప్రధాన రహదారిపై భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సుధీర్, ప్రదీప్, మణికంఠ, వీరు, నాగరాజు, అరవింద్, సురేష్, సాయి, విష్ణు, సరిత, జయ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార వారోత్సవాలు



అవగాహన ర్యాలీ..

అశ్వారావుపేటరూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని జమ్మిగూడెం సెక్టారు పరిధిలోని అచ్యుతాపురం, అశ్వారావుపేట సెక్టారు పరిధిలోని పేరాయిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార వారోత్సవాల సందర్భంగా గర్భిణులు, చిన్నారులకు పోషకాహార ప్రాధాన్యత వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, సీడీపీఓ రోజా రాణి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఎస్.కుమారి, రాజేశ్వరి, వరలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.